కర్నూలు | నంద్యాల
వార్త
30 సెప్టెంబర్ 2026 బుధవారం పేజీలు 4

# మంత్రి టీజీ భరత్ విజ్ఞప్తికి.. కేంద్రం ఆమోదం

**: మచిలీపట్నం-కర్నూలు మధ్య విజయవాడ మీదుగా కొత్త రైలు**

**కర్నూలు, హాస్పిటల్ సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** కర్నూలు నగర ప్రజల రైలు ప్రయాణ సౌకర్యాలను మరింత మెరుగుపరిచే దిశగా మరో ముందడుగు పడింది. కర్నూలు సిటీ-మచిలీపట్నం మధ్య విజయవాడ మీదుగా కొత్త రైలు సర్వీస్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చేసిన విజ్ఞప్తికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్.. మంత్రి టీజీ భరత్‌కు లేఖ ద్వారా సమాచారం అందించారు. కర్నూలు ప్రజలకు మెరుగైన రైలు అనుసంధానం కల్పించాలనే ఉద్దేశంతో మంత్రి టీజీ భరత్ 2025 ఏప్రిల్ 2న, 2026 జూలై 16న కేంద్ర రైల్వే మంత్రికి లేఖలు రాశారు. ఆయన విజ్ఞప్తికి స్పందించిన కేంద్రం మచిలీపట్నం-కర్నూలు సిటీ మధ్య విజయవాడ మీదుగా కొత్త రైలు ప్రవేశపెట్టేందుకు ఆమోదం తెలిపింది. దీంతో కర్నూలు నుంచి విజయవాడ, మచిలీపట్నం ప్రాంతాలకు రైలు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపడనుంది. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. తన విజ్ఞప్తికి స్పందించి కొత్త రైలు సర్వీసును మంజూరు చేసిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ రైలు సర్వీస్ అందుబాటులోకి వస్తే కర్నూలు ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు విజయవాడ, మచిలీపట్నంతో కర్నూలుకు నేరుగా రైలు అనుసంధానం ఏర్పడుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిరంతరం సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రజా సమస్యలను పరిష్కరిస్తా

**: మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ**

**డోన్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** డోన్ నియోజకవర్గం లోని ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కోట్ల కుటుంబం ముందు ఉంటుందని డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ప్రజలకు వివరించారు మంగళ వారం డోన్ పట్టణంలోని 20వ వార్డులో సుందర్ సింగ్ కాలనీ లో ఉన్న ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని ప్రజలకు భరోసా కల్పిస్తూ వార్డులో నూతనంగా మంజూరైన సిసి రోడ్లు నిర్మాణ పనులు అమృత్ టు పాయింట్ జీరో పథకం ద్వారా తాగునీటి వసతులు మెరుగుదల అలాగే డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి పనుల గురించి స్థానిక ప్రజలకు వివరించారు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు ప్రజలతో నేరుగా మాట్లాడుతూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కారాన్ని కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఆమె వెంట టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# వైసీపీలో ముసలం..నందవరంలో వర్గపోరు..!

**- ఒకే పార్టీలో రెండు వర్గాలు..**
**అటు ఇటు కానీ కార్యకర్తలు**





**పార్టీని బలోపేతం చేయాలని రాబోయే స్థానిక ఎన్నికల్లో పట్టం కట్టాలని ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో యూనిట్ మీటింగ్‌లు ఏర్పాటు చేయాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంచార్జీలకు దిశా నిర్దేశం చేశారు. అందులో భాగంగా సోమవారం నందవరం మండలంలో వైసీపీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. అధినేత అదేశించింది ఐక్యతకోసం అయితే ఇక్కడ జరుగుతుంది మాత్రం చీలిక రాజకీయమే అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.**

**నందవరం, సెప్ట్ంబర్ 29, ప్రభాతవార్తః** ప్రస్తుతం మండలంలో కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని ఇదే సమయంలో వైసీపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్థానికంగా చర్చ నడుస్తుంది. అధికార పార్టీని ఎదుర్కోవాల్సిన ప్రతిపక్ష నాయకులు మాత్రం సొంత పార్టీలో విభేదాలతో సతమతమవుతున్నారు. రెండు రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే మండలానికి వచ్చినా కనీసం 100మంది కార్యకర్తలు కూడ కదలని పరిస్థితి నెలకొంది. దీనిని అదునుగా భావించి స్థానిక ఎన్నికల్లో ధీటుగా పోటీచేసి పట్టు నిలుపుకోవాల్సిన వైసీపీ అంతర్గత కుమ్ములాటలతో జిల్లా వా ్యప్తంగా చర్చనీయాంశంగా మారిందని చెప్పుకోవచ్చు. ఇదే పార్టీ పరిస్థితికి అద్దం పడుతుంది. ఇంచార్జీ ఏకపక్ష నిర్ణయంతో ముదిరిన ముసలంః నందవరం వైసీపీ రెండువర్గాలుగా చీలిపోయిందన విషయం బహిరంగ రహస్యమే. ఇరువర్గాల మధ్య సమన్వయ లోపం కొట్టుకొచ్చినట్లు కనిపిసో ్తంది. ఈసమన్వయ లోపాన్ని సరిచేయకుండా ఇరువర్గాలను ఒకేతాటిపైకి తీసుకురాకుండా వైఎస్సార్‌సీపీ ఇంచార్జీ రాజీవ్‌రెడ్డి ఏకపక్షంగా మండల సమావేశం ఏర్పాటు చేయడంతో పార్టీలో ముసలం మరింత ముదిరింది. తమను పట్టించుకోకుండా సమావేశాలు పెడితే ఎలా అంటూ ఒకవర్గం నేతలు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా క్రిందిస్థాయి కార్యకర్తలు అటు ఇటు కానీ పరిస్థితిల్లో అయోమయంలో పడ్డారు. అధినేత ఐక్యత కోరుకుంటుంటే ఇంచార్జీ మాత్రం వర్గపోరుకు కారణమవుతున్నారని సొంతపార్టీ కార్యకర్తలే చెవులు కొరుక్కుంటున్నారు. ఇదేపరిస్థితి కొనసాగితే రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీకి కోలుకోలేని దెబ్బతగులుతుందని సీనియర్ నాయకులు అందోళన వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

**- నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి**

**కొత్తపల్లి, సెప్ట్ంబర్ 29, ప్రభాతవార్తః** గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషిచేస్తున్నామని నంద్యాల పార్లమెంటు సభ్యురాలు, లోక్ సభ టిడిపి డిప్యూటి ఫ్లోర్‌లీడర్ డా.బైరెడ్డి శబరి అన్నారు. ఆమె మంగళవారం కొత్తపల్లి మండలం ఎం లింగాపురంలో ఎంపీ నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎంపీ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కృషిచేస్తున్నామన్నారు. మండల కే ంద్రం కొత్తపల్లిలో పురాత తాండవ మల్లేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కామన్ గుడ్‌ఫండ్ ద్వారా నిధుల విడుదలకు కృషిచేస్తానని దేవాదాయశాఖ అధికారుల సహకారంతో తాండవ మల్లేశ్వరస్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనులకు అన్నివిధాలుగా సహకరిసా ్తనని గ్రామపెద్దలకు ఎంపీ హామి ఇచ్చారు. అలాగే గత వారం కొత్తపల్లె కేజీబీవి విద్యాల యంలో మృతిచెందిన భవ్య కుటుంబానికి న్యాయం చేయాలని తల్లిదండ్రులు ఆమెకు వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో ఎంపీడివో మేరి, డిప్యూటి తహశీల్దార్ ఆరుణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ జుబేర్, ఎం లింగాపురం చిన్న, పుల్లారెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లయి డైరెక్టర మహేష్‌నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డా.కాకరవాడ చిన్న వెంకటస్వామి, నారల శ్రీనాథ్‌రెడ్డి, శివారెడ్డి, రామచంద్రారెడ్డి, మినరల్ వాటర్ కాంట్రాక్టర్ జగన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీని వీడి 40 కుటుంబాలు టీడీపీలో చేరిక



**ఆళ్లగడ్డ, సెప్ట్ంబర్ 29, ప్రభాతవార్తః** మన భూమా, మన ధీమా కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలోని 9వవార్డులో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పర్యటించారు. ఆ వార్డులోని నూర్ బాష కుటుంబంతో పాటు సుమారు 40 కుటుంబాలు వైసీపీని వీడి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆమె కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఇంటికి వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న ప్రతికార్యకర్తకు అండగా ఉంటామని ఆళ్లగడ్డలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా అందరు ప్రశాంతంగా జీవించాలన్నదే మా లక్ష్యమన్నారు. మాబలం ప్రజా బలమని ప్రజల నమ్మకంతోనే మేం ముందుకు సాగుతున్నామని తెలిపారు.

## గ్రామాల మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా

**- 2.43 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ**
**- రూ.10 లక్షల సీసీ రోడ్ల ప్రారంభం**

**బేతంచెర్ల, సెప్ట్ంబర్ 29, ప్రభాతవార్తః** ప్రతిగ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పండుగ 3.0 కింద విడుదలైన నిధులతో పాటు ఇతర నిధులతో కూడిన రూ.2.43 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజతో పాటు రూ.10 సీసీ రోడ్ల ప్రారంభోత ్సవాన్ని ఎమ్మెల్యే కోట ్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి మంగళవారం మండల పరిధిలోని ఎంబాయి గ్రామంలో సీసీ రోడ్లకు రూ.10 లక్షలతో మండ్లవానిపల్లెలో బైనపల్లెలో రూ.5 లక్షలతో, శంకరాపురం, రూ.10 లక్షలతో సీతారామాపురంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వలకు అధికారులు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి భూమిపూజ చేయడం జరిగింది. అలాగే బైనపల్లె నుండి కొమురోలు వరకు రహదారి కోసం రూ.1.98 కోట్ల రహదారి పనులకు భూమిపూజ చేశారు. మండ్లవాని పల్లెలో రెండు గోకుల్ షెడ్లకు భూమిపూజ చేయడం జరిగింది. బైనపల్లెలో రూ.10 లక్షలతో వేసిసి సీసీ రోడ్డును ప్రారంభించారు. వీటితో పాటు గ్రామాల్లో తాగునీటి వసతి, ఇతర మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు. అన్నిరంగా అభివృద్ధిని సాధించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. అయా కార్యక్రమాల్లో టీడీపీ మండల కన్వీనర్, యల్ల నాగయ్య, నాయకులు మహేష్, నాగేశ్వర్‌రెడ్డి, శేఖర్, వెంకటరాముడు, చంద్రశేఖర్ గౌడ్, మధు, ఎంపీడివో ఫజుల్ రహిమాన్, మండల అధికారులు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# విజిలెన్స్‌దాడులపై.. అనుమానం వ్యక్తం చేస్తున్న విలేజర్స్

**- అక్రమాలు సక్రమం చేసేందుకే.?**
**- తవ్వింది చారెడు, ప్రకటించింది పుట్టెడు**
**- రాయల్టీ వేబిల్లులు పొందేందుకే ఈ దాడులా?**
**- అక్రమ తవ్వకాలపై జరిగిన విజిలెన్స్ దాడులపై వ్యక్తమవుతున్న అనుమానాలు**






**బేతంచెర్ల, సెప్ట్ంబర్ 29, ప్రభాతవార్తః** మండల పరిధిలోని గూటుపల్లె సమీపంలో ఈనెల 28న మైనింగ్ విజిలెన్స్ అధికారులు అక్రమ ఇనుప ఖనిజం తవ్వకాలపై దాడిచేసి వందల టన్నుల్లో ఖనిజాన్ని సీజ్‌చేశామని ప్రకటించడంపై చుట్టుపక్కల విలేజర్స్ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తవ్వింది చారెడు అయితే, ప్రకటించింది పుట్టెడంతగా ఉందని కేవలం అక్రమంగా తవ్వకున్నది సక్రమం చేయడమే కాకుండా భవిష్యత్తులో మరింత ఖనిజాన్ని అక్రమంగా తవ్వుకు నేందుకు అక్రమాలకు కొమ్ముకాసేవిధంగా ఈదాడులున్నాయని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 28న జరిగిన దాడుల్లో కేవలం 100 టన్నుల్లోపు ఇనుప ఖనిజం ఉంటే 710 టన్నులని అధికారులు ప్రకటించడం పట్ల అదిచూసిన పలువురు గ్రామస్థులు ముక్కున వేలేసుకుంటున్నారు. సాధారణంగా ఏదైనా ఖనిజాన్ని ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా తవ్వితీస్తే వాటిని తీర్చేయడం తదనంతరం మైనింగ్‌శాఖ వేలం వేసి వాటికి అధికారికంగా వే బిల్లులు ఇవ్వడం జరుగుతుంది. ఇందులో భాగంగానే తవ్వినది 100 టన్నులలోపు ఖనిజాన్ని 710 టన్నులుగా ప్రకటించి మరింత ఖనిజాన్ని అక్రమంగా తవ్వుకు నేందుకు అక్రమార్కుల కొమ్ముకాసేందుకే విజిలెన్స్ అధికారులు ప్రకట చేశారా అని పలువురు అనుమానం వ్యక్తం చేశారు. నిజంగానే అక్రమ ఖనిజ తవ్వకాలను అరికట్టాలనుకునే అధికారులు 710 టన్నుల ఖనిజాన్ని అక్రమార్కులు తవ్వి నిల్వ చేస్తుంటే క్షేత్రస్థాయిలో సోలార్‌కు భూములంటూ విండ్ పవర్‌కు భూములంటూ నిత్యం సర్వేలు..

• వివరాలు 2లో

### చెన్నకేశవ రెడ్డి కంచుకోటలో..
# టీడీపీ పట్టు కోసం వ్యూహామా..!?

**: నాలుగు గ్రామాల్లోనే భారీ పోలీసు బందోబస్తుపై చర్చ**
**: విద్యా కమిటీ ఎన్నిక ఫలితాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి**
**: స్థానిక ఎన్నికలకు ముందే బలం పెంచుకునే ప్రయత్నమా?**
**: అత్యధికంగా టీడీపీ సానుభూతి పరుల విద్యాకమిటీ చైర్మన్ల ఎన్నిక..**



**ఎమ్మిగనూరు టౌన్,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యా కమిటీ చైర్మన్ల ఎన్నికలు జరిగినప్పటికీ, రాళ్లదొడ్డి, సిరాలదొడ్డి, ఎర్రకోట, కడిమెట్ల గ్రామాల్లో మాత్రం ప్రత్యేకంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఎన్నికలు పూర్తయ్యే నాటికి ఈ నాలుగు గ్రామాల్లో రాళ్లదొడ్డి గ్రామంలో వైఎస్సార్‌సీపీ మద్దతు దారులు, సిరాలదొడ్డిలో టీడీపీ మద్దతుదారులు, ఎర్రకోటలో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు, కడిమెట్లలో టీడీపీ మద్దతుదారులు విద్యా కమిటీ చైర్మన్లుగా ఎన్నికైనట్లు సమాచారం.

**చెన్నకేశవ రెడ్డి బలమైన ప్రాంతాల్లో పట్టు కోసం ప్రయత్నమా..?**

ఈ నాలుగు గ్రామాలు మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డికి బలమైన రాజకీయ పట్టు ఉన్న ప్రాంతాలుగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు పేర్కొంటున్నారు.ఇలాంటి గ్రామాల్లో టీడీపీ తన రాజకీయ పట్టు పెంచుకోవడానికి విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికను కూడా కీలకంగా తీసుకుందా? అనే చర్చ స్థానికంగా సాగుతోంది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు గ్రామస్థాయిలో రాజకీయ బలం పెంచుకోవడం, తమకు అనుకూలమైన వర్గాలను బలోపేతం చేసుకోవడం కోసం అధికార కూటమి ప్రత్యేక దృష్టి పెట్టిందనే అభిప్రాయాలను వైఎస్సార్‌సీపీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నారు.అయితే ఇది వారి రాజకీయ ఆరోపణ, అభిప్రాయం మాత్రమే; దీనిపై టీడీపీ నేతల అధికారిక స్పందన తెలియాల్సి ఉంది.

**వైసీపీ అభ్యర్థులు గెలిస్తే ప్రభావం ఉంటుందనే ఆందోళనా?**

మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యా కమిటీ ఎన్నికలు జరిగినా ఈ నాలుగు గ్రామాల్లోనే ప్రత్యేకంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

• వివరాలు 2లో

# స్థానిక సంస్థల ఎన్నికల్లో.. అన్ని స్థానాల్లో పోటీ చేయాలి

**: వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇంచార్జీల సమావేశంలో నిర్ణయం**

**కర్నూలు అర్బన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్తః** కర్నూలు జిల్లా వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పార్టీ ఇంచార్జీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరయ్యారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో జరగనున్న కార్పొరేషన్, మున్సిపాలిటీ, నగర పంచాయతీ, జిల్లా పరిషత్, మండల పరిషత్, సర్పంచ్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేయాలని సమావేశంలో చర్చించారు. పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులకు నియోజకవర్గ ఇంచార్జీలు అండగా నిలిచి, ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం, నియోజకవర్గాల వారీగా పరిస్థితులను సమీక్షించడం వంటి అంశాలపై కూడా చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ చల్లా మధుసూదన్ రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, నంద్యాల జిల్లా పార్టీ పరిశీలకురాలు, ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి, కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్.వి. మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, ఎమ్మెల్సీ మధుసూదన్, మాజీ మేయర్ బి.వై. రామయ్య, బుట్టా రేణుక తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన మాజీ శాసన సభ్యులు గంగుల బిజేంద్ర రెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి, శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, కంగాటి శ్రీదేవి, ఎస్.వి. విజయ మనోహరి, హఫీజ్ ఖాన్, బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి, మణి గాంధీ, కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, దారా సుధీర్, అహ్మద్ అలీఖాన్ తదితర ముఖ్య నాయకులు సమావేశానికి హాజరయ్యారు.



# గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించడమే.. పల్లెపండుగ 3.0 లక్ష్యం

**- గాజులదిన్నెలో రూ.1.40 కోట్ల్లతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్ల ప్రారంభం**

**గోనెగండ్ల, సెప్టెంబరు, 29, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ప్రతి ఒక్కరికి ఉపయోగం కలిగేలా మౌళిక వసతులు కల్పించడమే పల్లెపండుగ 3.0 లక్ష్యం అని కర్నూలు పార్లమెంట్ సభ్యుడు బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం గోనగండ్ల మండల పరిధిలోని గాజులదిన్నె గ్రామంలో రూ. 1.40 కోట్లతో ఎంపీ నీధులతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లు, డ్రైనేజి పనులను ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. అనంతకు ముందు గ్రామంలో ఇద్దరి నాయకులను కురవ కార్పొరేషన్ డైరెక్టర్ ఆధ్వర్యంలో మేళతాళలతో పుష్పవర్షం కురిపిస్తు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అలాగే గ్రామ సచివాలయం, గోకులం షెడ్డును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ పల్లెపండుగ 3.0 తో గ్రామాల్లో అభివృద్దికి కొత్త ఊపిరి పోసినట్లుయిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ది పనులు చేపట్టలేదని వారు మండిపడ్డారు. ఎల్‌నినో ప్రపంచ వ్యాప్తంగా ఉన్నప్పటికి రాయలసీమలో ఎక్కడ పంటలు ఎండకుండా గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతున్నారు. గాజులదిన్నె ప్రాజెక్టులో నెలకొన్న అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ ప్రాంత ప్రజలకు తాగు సాగు నీటి సమస్య రాకుండా చూస్తామని హమీ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా జలజీవన్ మిషన్ పనులు వెగంగా జరుగుతున్నాయని ఆపనులు తర్వలో పూర్తి అవుతయని అన్నారు. అపనులు పూర్తి అయితే జిల్లాలోని ఏ గ్రామంలోను తాగునీటి సమస్య ఉండదని వారు తెలిపారు. గ్రామాల్లో అభివృద్దికి పటుపడుతున్న టీడీపీ ప్రభుత్వంకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. వచ్చే స్థానిక ఎన్నికలలో గ్రామాల ప్రజలు తప్పక కూటమీ మద్దతుదారులకు ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత ఉ ందన్నారు. అలాగే రాష్ట్ర కురవ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, మాజీ ఎంపీపీ హనుమంతు ప్రసగించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఉపాధ్యక్షుడు భాస్కర్ల చంద్రశేఖర్, రామకృష్ణ, హనుమంతు, బేతాళ బడేసా, ప్రభాకర్‌నాయుడు, చంద్ర, మురళినాయుడు, రమేష్‌న ాయుడు, ఐరన్‌బండ బాషా, తిరుపతయ్య నాయుడు, నజీర్‌సాహెబ్, గాజులదిన్నె ప్రాజెక్టు చేపల సంఘం అధ్యక్షుడు రంగస్వామినాయుడు, శ్రీనివాసులు, ఉల్లిగడ్డల రాముడు, ఎర్రబాడు మౌల, నూఅహ్మద్, నాగన్న, హరి, షేక్షావలి, హైమావతి, అధికారులు ఎంపీడీవో మణిమంజరి, ఏఈ శివశంకర్, డీప్యూటి ఎంపీడీవో అనంతశయన పాల్గొన్నారు.



04 page 6_04 page 6.qxd 29-09-2026 PM 11:22 Page 1



# ప్రశాంతంగా ముగిసిన విద్యా కమిటి చైర్మన్ల ఎన్నిక

**- కోరంల్లేక 7 పాఠశాలల్లో నిల్చిన ఎన్నికలు**
**- అన్ని చోట్ల ఏకగ్రీవాలే**
**- క్లీన్ స్వీప్ చేసుకున్న కూటమి పార్టీలు**
**- ఎక్కడా .. కూడా పోటీ ఇవ్వని విపక్షాలు**

**కోడుమూరు,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన విద్యా కమిటి చైర్మన్ ఎన్నికలల్లో భాగంగా మంగళవారం కోడుమూరు మండలంలో జరిగిన చైర్మన్ల ఎన్నికల కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిసాయి. మండలంలో అన్ని చైర్మన్ల స్థానాలను కూటమి పార్టీలు ఏకగ్రీవం చేసుకొని క్లీన్ స్వీప్ చేసుకున్నాయి. కోడుమూరు మండలంలోని మొత్తం 54 జిల్లా పరిషత్ ఉన్నత,ప్రాథమిక పాఠశాలల విద్యాకమిటి చైర్మన్ల ఎన్నికల కార్యక్రమాలు మండల విద్యాశాఖా అధికారి రామచంద్రుడు ఆధ్వర్యంలో సాగాయి. వీటిలో 7 పాఠశాలలకు కోరంల్లేక చైర్మన్ల ఎన్నికలు వాయిదా పడ్డాయి. మిగతా 47 పాఠశాలలకు జరిగిన చైర్మన్ల ఎన్నికలను కూటమి పార్టీలు కైవసం చేసుకొని క్లీన్‌స్వీప్ చేసుకున్నారు.

**విద్యాకమిటి చైర్మన్ల ఎన్నికల వివరాలు :** స్థానిక ఎపి మోడల్ స్కూల్‌లో జరిగిన విద్యా కమిటీ చైర్మన్‌గా బి.మధు,వైస్ చైర్మన్‌గా ఎస్.భారతిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా జిల్లా పరిషత్ బాలుర పాఠశాల కమిటీ చైర్మన్‌గా కె.సుధా,వైస్ చైర్మన్‌గా జి.భాస్కర్‌లు,జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు చైర్మన్‌గా ఎం.సత్యనారాయణ,వైస్‌చైర్మన్‌గా బి.రామ లక్ష్మీలు ఎన్నికయ్యారు. స్థానిక ఎంపీపీ కొండపేట పాఠశాలకు చైర్మన్‌గా టి.పెద్ద రాముడు,వైస్ చైర్మన్‌గా వై.శాలి,ఎంపీపీ ఊర్దూ పాఠశాలకు చైర్మన్‌గా హసీనా,వైస్ చైర్మన్‌గా సంషాద్,ఎంపీపీ మాల కాలనిలో ఉన్న పాఠశాలకు చైర్మన్‌గా జి.లక్ష్మీదేవి, వైస్‌చైర్మన్‌గా ఎస్.రవికుమార్,ఎంపీపీ పెద్ద బోయ గేరి పాఠశాలకు చైర్మన్‌గా ఎం.శ్రీనివాసులు,వైస్ చైర్మన్‌గా కె.దేవమణిలు,ఎంపీపీఎస్ బిసి కాలనీలోని పాఠశాలకు చైర్మన్‌గా బి.నీలావతి,వైస్‌చైర్మన్‌గా మనిరాజు,ఎంపీపీఎస్ ఎలిమెంటరీ సంతపేట పాఠశాలకు చైర మన్‌గా కె.చంద్రశేఖర్,వైస్‌చైర్మన్‌గా ఎ.మాబుని,జిల్లా పరిషత్ ఊర్దూ ఉన్నత పాఠశాలకు చైర్మన్‌గా అబ్దుల్ రహిమాన్,వైస్‌చైర్మన్‌గా షాహీన్‌బిలు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఆయా పాఠశాలలకు చైర్మన్లుగా ఎన్నికైన వారికి అధ్యాపక బృందం ఘనంగా సన్మానాలు చేశారు. ఈ ఎన్నికల కార్యక్రమాలల్లో స్థానిక టీడీపీ,బిజెపి,జనసేన పార్టీల నాయకులు గంగాధర్ నాయుడు, ఎల్లప్ప నాయుడు, ఇ.రవీంద్ర గౌడ్,గోపాల్ నాయుడు, ఇంతియాజ్, కురువరాముడు, బ్రిటీష్ రాముడు, రవి, మహేష్ నాయుడు,సురేంద్ర,అశోక్,రాముడు తదితరులు పాల్గొన్నారు.



# అవగాహనతోనే హెచ్ఐవి రహిత సమాజం : జాయింట్ కలెక్టర్



**నంద్యాల హాస్పటల్,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** అవగాహనతోనే హెచ్ఐవి రహిత సమాజం సాధ్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనంజయ్ గనోరే అన్నారు. మంగళవారం ఎయిడ్స్ నివారణ ప్రచారంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళావవల నుంచి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వరకు 5 కె రెడ్ రన్ లో ఆయన పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు హెచ్ఐవి నివారణే ధ్యేయంగా విస్తృత ప్రచార నిర్వహాణలో భాగంగా 5కె రన్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ అంశంపై ప్రతి ఒక్కరికి అవగాహనే ఉండాలన్నారు. చికిత్స తీసుకోవడం ద్వారా హెచ్ఐవితో జీవిస్తున్న వారు సాధారణ జీవితం కొనసాగించ వచ్చని చికిత్స ద్వారా వైరల్ లోడ్‌ను నియంత్రించడం వలన ఇతరులకు ముఖ్యంగా తల్లి నుంచి బిడ్డకు సంక్రమణను నివారించేందుకు అవకాశం ఉంటుందని జేసి తెలిపారు. హెచ్ఐవి పరీక్ష చేయించుకోవడంలో ఎలాంటి సిగ్గు లేదా భయం అవసరం లేదని అవసరమైన యువత ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని జిల్లా ఆసుప్రతుల సమన్వయ అధికారి డాక్టర్.లలిత తెలిపారు. రన్‌లో ప్రతిభ కనపరిచిన పురుషుల విభాగంలో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్.శారదబాయి ప్రశంసించారు. మొదటి బహుమతి సాధించిన ఆర్.బి.వినోద్ కుమార్ రెండవ బహుమతి సాధించిన ఎం.ఓబులేషు. అదే విధంగా మహిళల విభాగంలో మొదటి బహుమతి సాధించిన ఎం.సావిత్రిబాయి, రెండవ బహుమతి సాధించిన ప్రసన్నలను అభినంధించి రాష్ట్రస్థాయిలో అక్టోబర్ 8న జరిగే పోటీలో పాల్గొంటారని డాక్టర్.శారదాబాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డా.భరత్ డాక్టర్.కాంతా రావు నాయక్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ ఆలీహైదర్, జిల్లా క్రీడాశాఖ అధికారులు శ్రీనువాసులు, ప్రసాద్, స్వచ్చంధ సంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలోనే రాష్ట్ర అభివృద్ధి

**- టీడీపీ మంత్రాలయం ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి**
**- సీసీ రోడ్డు నిర్మాణాలకు భూమిపూజ**



**మంత్రాలయం, సెప్టెంబరు 29, ప్రభాతవార్త;** ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మాధవరం గ్రామంలో పల్లె పండగ 3.0 కార్యక్రమంలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.20 లక్షలతో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. కావునా నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, బీజేపీ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, లక్ష్మయ్య, ఏపీడీ లోకేశ్వర్, ఎంపీడీఓ నూర్జహాన్, పీఆర్ఏఈ మల్లయ్య, ఎస్ఐ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

**- గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి**
**- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి**



**ఆలూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త;** ఆలూరు పట్టణంలోని కోట వీధిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లె పండగ 3.0 కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, రైతు సంక్షేమం, పారిశుద్ధ్యం, ఉద్యాన అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందన్నారు. పల్లె పండగలో భాగంగా ఆలూరు నియోజకవర్గానికి రూ.21 కోట్లు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మద్దిలేటిస్వామి, సొసైటీ చైర్మన్ ఈరన్న, కన్వీనర్ శీనప్ప, టీడీపీ నాయకులు బెంగళూరు కిషోర్, మైనార్టీ నాయకుడు రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## కందనాతి,కడివెళ్ల లో పల్లెపండుగ 3.0



**ఎమ్మిగనూరు రూరల్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు మండల పరిధిలో కందనాతి, కడివెళ్ల, గ్రామాల్లో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డి పల్లెపండుగ 3.0 కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళవారం మండల పరిధిలో కందనాతి, కడివెళ్ల, గ్రామాల్లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, పూర్తయిన పనులను ప్రారంభించారు. గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే పల్లెపండుగ 3.0ముఖ్య లక్ష్యమని ఎమ్మెల్యే బివి తెలిపారు. పల్లెల అభివృద్ధి ప్రజల సౌకర్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ, గ్రామ సచివాలయ సిబ్బంది, ఏఎంసీ చైర్మన్,మండల అధ్యక్షులు, ఏఎంసీ డైరెక్టర్, శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి డైరెక్టర్,స్థానిక నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

**- ఎంపి బైరెడ్డి శబరి**



**జూపాడుబంగ్లా, సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్‌సభ టిడిపి డిప్యూటి ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్. బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం నందికొట్కూరు నియోజ కవర్గం జూపాడుబంగ్లా మండలం తరిగోపుల గ్రామం కొత్తపల్లి మండలం ఎం.లింగాపురం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఎం.పి.ప్రారంభించారు. తరిగోపుల గ్రామంలో రెండు సీసీ రోడ్లు, రెండు రక్షణ గోడలు రూ.20 లక్షలతో పూర్తి చేసిన పనులను ఎంపి ప్రారంభించారు. తరగోపుల గ్రామానికి మినరల్‌వాటర్ ప్లాంట్, అదనంగా సీమెంట్ ఉననోడ్లు కూడా కొత్తగా మంజూరు చేస్తున్నట్లు ఎం.పి.గ్రామస్తులకు హామీ ఇచ్చారు. మాజీ జడ్పీటిసి నాగేశ్వరరావు, పి.ఆర్.డి.ఈ.సుందకర్‌బాబు, ఏఈ బషీర్, ఎంపిడిఓ గోపినాథ్, తహాసిల్దార్ చంద్రశేఖర్ నాయ్ నాయకులు వెంకటరమణ, పారుమంచాల కరుణాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

# గడువులోపు.. పరిశ్రమలకు అనుమతులు

**: ఎంఎస్ఎంఈ పార్కుల్లో మౌలిక వసతుల పనులు వేగవంతం చేయాలి**
**: ఆర్ఏఎంపీపై విస్తృత అవగాహన కల్పించాలి**



**కర్నూలు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతులు, సాంకేతిక సహకారం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో జిల్లాలో పరిశ్రమల పురోగతి, అనుమతులు, ఎంఎస్ఎంఈ పార్కులు, పారిశ్రామిక క్లస్టర్లు, ఆర్ఏఎంపీ కార్యక్రమాల అమలుపై కలెక్టర్ సమీక్షించారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా 42 దరఖాస్తులు రాగా, 24కు అనుమతులు లభించాయని, మరో 18 దరఖాస్తులు వివిధ శాఖల వద్ద పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు తెలిపారు. పెండింగ్ దరఖాస్తులను శాఖల వారీగా గుర్తించి, ప్రతి దరఖాస్తుకు నిర్దిష్ట గడువు నిర్ణయించి సత్వరంగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులు ఏ స్థాయిలో పెండింగ్‌లో ఉన్నాయో గుర్తించి, జాప్యానికి కారణాలను పరిష్కరించాలని సూచించారు. ఎమ్మిగనూరు, ఆలూరు, కోడుమూరు తదితర ప్రాంతాల్లోని ఎంఎస్ఎంఈ పార్కుల్లో రోడ్లు, విద్యుత్, నీరు వంటి మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రారంభం కాని పనులను వెంటనే ప్రారంభించి, కొనసాగుతున్న పనులకు నిర్దిష్ట పూర్తి గడువు నిర్ణయించాలని తెలిపారు. మూడు నెలల గడువు ఉన్న పనులపై వారానికోసారి సమీక్ష నిర్వహించాలని సూచించారు. స్థానిక వనరులతో పారిశ్రామిక క్లస్టర్లు స్థానిక వనరులు, సంప్రదాయ వృత్తులు, వ్యవసాయ ఉత్పత్తులు, ఇప్పటికే ఉన్న ఎంఎస్ఎంఈ యూనిట్ల ఆధారంగా ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద కొత్త పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించి అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. హ్యాండ్‌లూమ్, పవర్‌లూమ్, పత్తి, ఆహార శుద్ధి, మిరప, టమాటా తదితర రంగాల్లో క్లస్టర్ల ఏర్పాటుకు అవకాశాలను గుర్తించాలని తెలిపారు. ఆసక్తి ఉన్న పారిశ్రామిక యూనిట్లు, వృత్తిదారులను గుర్తించి ప్రత్యేక ప్రయోజన సంస్థ ఏర్పాటు, రిజిస్ట్రేషన్, సమగ్ర ప్రాజెక్టు నివేదికల తయారీ, ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణ వంటి ప్రక్రియలను నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్ఏఎంపీపై అవగాహన పెంచాలి ఆర్ఏఎంపీ కార్యక్రమం కింద ఎంఎస్ఎంఈలకు అందుబాటులో ఉన్న ప్రోత్సాహకాలు, సాంకేతిక, సంస్థాగత సహకారంపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. యువత, స్టార్టప్‌లు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు స్వయం ఉపాధి, పరిశ్రమల స్థాపన, ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సహాయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డిగ్రీ కళాశాలల చివరి సంవత్సరం విద్యార్థులకు పారిశ్రామిక అవకాశాలు, స్టార్టప్‌లు, ప్రభుత్వ ప్రోత్సాహకాలపై ప్రాయోగిక అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి జవహర్ బాబు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారి దీప్తి, ఎల్‌డీఎం మోహన్, మార్కెటింగ్ ఏడీ నారాయణ మూర్తి, కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజినీర్ కిషోర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, జిల్లా రవాణా శాఖ అధికారి శాంతి, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రతినిధి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇరువర్గాల మధ్య.. ఘర్షణ

**-ఐదు పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికలు వాయిదా**



**కొత్తపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్తః** మండలంలో మంగళవారం ఎంపీపీఎస్, ఎంపీ యూపి, జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లోఎస్ఎంసీ ఎన్నికలు నిర్వహించారు. మండలంలో మొత్తం 43 పాఠశాలలకు గాను 38 పాఠశాలల్లో ఎన్నికలు సజావుగా జరగగా, రెండింటిలో గొడవలు, కేజీబివిలో విద్యార్థులు లేనికారణంగా, ఇంకో పాఠశాలలో గ్రూపు రాజకీయాల కారణంగా ఎన్నికలు వాయిదా పడ్డాయి. పాఠశాల్లో జరగాల్సిన ఎన్నికలు కాస్త ఘర్షణకు చోటిచ్చాయి. కొక్కెరంచ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల నందు 86మంది విద్యార్థుల తల్లిదండ్రులకు ఓటింగ్ జరగాల్సి ఉంది అయితే ఇందులో 67 మంది విద్యారు ్థల తల్లిదండ్రులు ఒకవర్గానికి మద్దతుగా నిలిచారు మరో 19 మంది విద్యార్థుల తల్లిదం డ్రులు మరోవర్గంవైపు మొగ్గుచూపారు. అయితే ఇక్కడ మెజార్టీ లేకపోవడంతో ఇప్పుడు ఎన్నికలు చేయలేమంటూ గొడవలు జరుగుతాయంటూ ఎన్నికలను వాయిదా వేయించారు. అయితే ఓటింగ్ జరగాల్సిందే నందు ఒక వర్గం పట్టుపట్టారు కాకపోతే పాఠశాల హెచ్ఎం, మండల ఎంఈవో ఇద్దరు కలిసి ఒకవర్గం మాటలు విని ఎన్నికలు వాయిదా వేయించారని తల్లిదండ్రులు ఆరోపించారు. కొద్దిసేపటికి ఈరోజు ఎన్నికలు జరపాల్సిందే అంటూ ఓవర్గం, ఇప్పుడు కాదు మూడు రోజుల తర్వాత జరపాలని మరో వర్గం ఘర్షణకు దిగారు. అక్కడే ఉన్న పోలీసులు నివారించి ఇరువర్గాలను చెల్లాచెదురు చేశారు. సింగరాజు పాఠశాలలో 45 మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఓటింగ్‌లో పాల్గొనాల్సి ఉంది. ఇక్కడ కూడ ఇరువర్గాలు చీలిపోయి 32 మంది తల్లిదండ్రులు రహస్య ఓటింగ్ కావాలని డిమాండ్ చేశారు. అందుకు అంగీకరించిన అధికారులు సిద్ధం చేయగా ఘర్షణ చోటుచేసుకొని శేఖర్ అనే వ్యక్తికి గొడవలో తలకు రక్తగాయం అయింది. దీంతో అక్కడ ఎన్నికలు నిలిపివేశారు. శివపురంలో వర్గగ్రూప్ కారణంగా నిలిపివేసినట్లు స్థానికుల సమాచారం. మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాలలో విద్యార్థులు రాకపోవడం, తల్లిదండ్రులు రాకపోవడంతో ఎన్నిక జరగలేదు. ఈవిషయంపై ఎంఈవో నాగరాజును వివరణ కోరగా కొన్ని సమస్యల కారణంగా గొడవల కారణంగా ఎన్నికలు వాయిదాపడ్డాయని వాటిని కూడ త్వరలో నిర్వహిస్తామని తెలిపారు.

# పాఠశాల ఎన్నికల్లో రాజకీయ జోక్యం.. చైర్మన్ ఎన్నిక వాయిదా

**- పోటీకి సై అన్న తల్లిదండ్రులకు బెదిరింపులా?**



**నందవరం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్తః** పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం విద్యాకమిటీ చైర్మన్ ఎన్నికలకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. మంగళవారం మండలంలోని అన్నిపాఠశాలల్లో విద్యాకమిటీ చైర్మన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోగా కనకవీడు గ్రామంలో మాత్రం ఎన్నికల సమరం రసవత్తరంగా మారింది. 170 మంది 121 మంది హాజరు. తగ్గేదేలే అన్న తల్లింద్రులు, కనకవీడు పాఠశాలలో మొత్తం 170 మంది తల్లిదండ్రులుండగా ఎన్నికకు 121 మంది హాజరయ్యారు. అందులో తెలుగుదేశం వైపు 21 మంది ఉండగా మిగిలినవారందరు వైస్సార్‌సిపి బలపరిచిన అభ్యర్థికి మద్దతుగా నిలిచారు. దీంతో అక్కడ ఎన్నిక అనివార్యమయింది. సామీరా తగ్గేదేలే అంటూ విద్యార్థుల తల్లిదండ్రులకు పోటీ సై అన్నారు. అయితే విద్యాకమిటీ చైర్మన్‌గా పోటీచేసేందుకు సిద్ధమయిన అభ్యర్థిని అక్కడికి చేరుకున్న కొందరు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ వ్యవస్థ చరవాణి ద్వారా పిలిపించుకొని బెదిరింపులకు గురిచేశారన్న ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. దీంతో ఆ అభ్యర్తి అక్కడే ఉంటూ నేను ఏవరికి బెదరను నాపై ఇంత ఒత్తిడి ఎందుకు తెస్తున్నారు. మీ ఆలోచన ఏమిటి అంటూ ప్రభుత్వ అధికారులను, పోలీసులను నిలదీశారు. దీనికి సరైన సమాధానం చెప్పలేక అధికారులు ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు స్థానిక మండల తహశీల్దార్ అబ్దుల్ వహాబ్, మండల విద్యాధికారి రఘునాధ్ తెలిపారు. విద్యాబుద్దులు నేర్చుకున్నచోటే రాజకీయ జోక్యం పోలీసులతో బెదిరింపులు ఎంతవరకు సమంజసమని విద్యార్థుల మనస్సుల్లో చిన్న వయసులోనే రాజకీయ బీజాలు నాటుతున్నారని గ్రామపెద్దలు పాత్రికేయుల ముందు అవేదన వ్యక్తం చేశారు.

## పగిడ్యాల మండలంలో 27పాఠశాలలో పాఠశాల కమిటీ చైర్మెన్‌ల ఎన్నికలు ఏకగ్రీవం

**- బీరవోలులో ఉత్కంఠ భరితంగా కమిటీ చైర్మెన్ ఎన్నిక**
**- జెడ్పీ, ఎంపియూపి, ఎంపిపిఎస్ ఎన్నికలు ప్రశాంతం - ఎంఈఓలు**



**పగిడ్యాల, సెప్టంబరు 29,ప్రభాతవార్త** పగిడ్యాల మండలంలోని జెడ్పీపాఠశాల, ప్రాథమి కోన్నత, ప్రాథమిక పాఠశాలలకు మంగళవారం పాఠశాల కమిటీ ఎన్నికలు జరిగాయి. మండలంలో 19 ప్రాథమిక, 2 ప్రాథమికోన్నత, 4జెడ్పీపాఠశాలలు, పగిడ్యాల ఎపి మోడల్‌స్కూల్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల, కస్తూర్బాబాలికల విద్యాలయం ఉండగా మంగళవారం పాఠశాలలకమిటీ ఎన్నికలు నిర్వహించగా 28 పాఠశాలలో కమిటీ చైర్మెన్, వైఎస్ చైర్మెన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. అయితేమండల పరిధిలోని బీరవోలులో మాత్రం ఉత్కంఠభరితంగా ఎన్నికలు జరిగాయి. కమిటీ చైర్మెన్‌గా ఎం.వెంకటేశ్వర్లు, కే.సృజన పోటీ పడ్డారు. వైఎస్ చైర్మెన్ తీసుకోమని పెద్దలు సూచించారు. అయితే ససేమిరా అంటూ చైర్మెన్ కావాలని పట్టుబట్టి ఎన్నికల బరిలో నిలిచారు. దీంతో సమస్యఉత్పన్నంకావడంతో ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలకు తావులేకుండా ఎస్ఐ సుబ్బారావుతోపాటు పోలీస్ సిబ్బంది పాఠశాల దగ్గరకు చేరుకున్నారు. అయినా ఎన్నిక ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో సమాచారం తెలియడంతో ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర అక్కడికి చేరుకున్నారు. చైర్మెన్ పదవీకోసం పోటీపడిన సృజన ఎన్నికల బరినుండి తప్పుకోవడంతో చైర్మెన్‌గా వెంకటేశ్వర్లు, వైఎస్ చైర్మెన్‌గా బి.మనీషను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికకావడంతో అధికారులు, పోలీసులు గ్రామస్తులు ఒక్కసారిగా ఊపిరిపీల్చుకున్నారు. ఎంఈఓలు పి.సుభాన్, మురళీమోహన్‌రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మెన్ ఎన్నికైన వారి వివరాలు తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల చైర్మెన్‌గా వై.గ్రేషమ్మ, ఏపిమోడల్ స్కూల్ చైర్మెన్‌గా ఎ.చిన్ననర్సింహా, కెజిబివి చైర్మెన్ కే.ఎల్లమ్మ, ప్రాతకోట ఎంపిపిఎస్ (స్పెషల్) చైర్మెన్ ఎ.విజయుడు, ఎంపిపిఎస్ (స్పెషల్) చైర్మెన్ రాజేష్, బీరవోలు ఎంపిపిఎస్ చైర్మెన్ ఎం.వెంకటేశ్వర్లు, కొత్త ముచ్చుమర్రి ఎపిపిఎస్ చైర్మెన్ సూర్య యశోదమ్మ, కొత్త పాలమర్రి ఎంపిపిఎస్ చైర్మెన్ వి.రాజు, కె.ప్రాగటూరు ఎంపిపిఎస్ చైర్మెన్ శివనాయుడు, కె.ఎల్లాల ఎంపిపిఎస్ చైర్మెన్ సరస్వతి, ఎ.గణపురం ఎంపిపిఎస్‌చైర్మెన్ కె.కవిత, ఎన్.గణపురం ఎంపిపిఎస్ చైర్మెన్ షేక్ జిలాని, నెహ్రూనగర్ ఎంపిపిఎస్ చైర్మెన్ బాలరాజు, తూర్పునెహ్రూనగర్ ఎంపిపిఎస్ చైర్మెన్ సయ్యద్ సలాంభాష, పి.ముచ్చుమర్రి ఎంపిపిఎస్ చైర్మెన్ కాటం క్రిష్ణ, తూర్పు ప్రాతకోటఎంపిపిఎస్ చైర్మెన్ కే.సాంబశివుడు, పడమర ప్రాతకోట ఎంపిపిఎస్ చైర్మెన్ ఏ.అశోక్, సంకిరేణిపల్లె ఎంపిపిఎస్ చైర్మెన్ కే.చెన్నయ్య, తూర్పు వనములపాడు ఎంపిపిఎస్ చైర్మెన్ ఎస్.సంజీవరావు, వనములపాడు ఎంపిపిఎస్ చైర్మెన్ సి.మద్దిలేటి,పగిడ్యాల ఎంపిపిఎస్ (ఎం.) చైర్మెన్ బి.నాగన్న, తూర్పు ప్రాతకోట ఎంపిపిఎస్ (ఉర్దు) చైర్మెన్ ఎం.సుభాన్‌భాష,లక్ష్మాపురం ఎంపిపిఎస్ చైర్మెన్ ఎస్.ఆనంద్, లక్ష్మాపురం ఎంపిపిఎస్ (ఉర్దు) చైర్మెన్ మొల్ల ఖాజ, నెహ్రూనగ్ జెడ్పీహెచ్ఎస్ చైర్మెన్ ఎస్.వెంకటేశ్వర్లు, పాతముచ్చుమర్రి జెడ్పీహెచ్ఎస్ చైర్మెన్ బి.పద్మావతి, పగిడ్యాల జెడ్పీహెచ్ఎస్ ఎన్.లింగస్వామి, ప్రాతకోట జెడ్పీహెచ్ఎస్ చైర్మెన్ సి.మారెన్న ఎకగ్రీవంగా ఎన్నికకావడంతో ఆయా పాఠశాలల హెచ్ఎంలు చైర్మెన్,వైస్ చైర్మెన్, కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించి సమావేశం నిర్వహించారు. ప్రాతకోట పాఠశాలలోఏకగ్రావంగా ఎన్నికలైన చైర్మెన్‌ల్లు అల్లూరు వెళ్లి ఎంఎల్ఏ గిత్త జయసూర్యను కలిశారు. ఆయన గెలుపొందిన చైర్మెన్‌ల్లకు దుశ్శాలువాలుకప్పి పూలమాలులేవేసి అభినందించారు. ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరకుండా ప్రశాతంగా ఎన్నికలు జరినట్లు ఎంఈఓలు పి.సుభాన్,మురళీమోహన్‌రెడ్డిలు తెలిపారు. ఎన్నికలు జరగడానికి సహకరించిన ముచ్చుమర్రిఎస్ఐ నరేంద్ర సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నిక లలో టిడిపి బలపరిచిన అభ్యర్థులు గెలవడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు.

## స్టాకు మార్కెట్ దెబ్బ.. దంపతులు ఆత్మహత్య

**: భార్య లేని చోట..తానేందుకు అంటు భర్త కూడా ఆత్మహత్య**



**నంద్యాల,క్రైమ్, సెప్టెంబరు 29,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లాలో రోజుకు ఒక చోట దంపతులు అత్మహత్యలు కళకళం రేపుతున్నాయి. నిన్న సాంభవరములో నేడు నంద్యాల పట్టణంలోని సంజీవ నగరులోని రోజా కుంటలో దంపతులు ఇద్దరు అత్మహత్యచేసుకుని తనువు చాలించారు. పూర్తి వివరాలోకి వెల్లితే నంద్యాల పట్టణంలోని సంజీవ నగరులోని కిరణ్, మౌళిక అనే దంపతులు బుక్ స్టాల్ నడుపుతున్నారు. అయితే బార్య మౌనిక స్టాక్ మార్కెట్‌లో ట్రేడింగ్‌లో డబ్బులు పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్ట పోయింది. దీనితో మనస్థాపానికి గురిఅయిన మౌనిక అత్మహత్య చేసుకుంది అయితేబార్య అత్మహత్య చేసుకుందన్నవిషయం తెలుసుకున్న భర్త కిరన్ బార్యలేని ఈలోకములో తానేందుకు అంటు అతను కూడా అత్మహత్య చేసుకుని తనువు చాలించాచు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. తల్లిదండ్రి ఇద్దరు ఈ లోకము విడిచి వెళ్లడముతో ఇద్దరు చిన్నారులు అనాదలైనారు. విషయం తెలుసుకున్న పోలీసులు శవాలను పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వం అసుపత్రికి తరలించి కేసునమోదు చేసుకున్నారు



## రూ.40 లక్షల నిధులతో పల్లెపండుగ



**నందికొట్కూరు,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన వికసిత్ భారత్‌గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ పథకం ద్వారా రూ.40 లక్షల వ్యయంతో మిడుతూరు గ్రామంలో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య భూమిపూజ చేసి పనులను లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు గత ప్రభుత్వ హాయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ రోడ్లను కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక పల్లె పండుగ ద్వారా నిధులు వెచ్చించి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వసతులు కల్పిస్తున్నామన్నారు. మిడుతూరులో ఎంతో కాలంగా సమస్యగా ఉన్న సీసీ రోడ్డును నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ శ్రీనువాసులు, యం.పి.డి.ఓ. దశరథరామయ్య, టిడిపి మండల కన్వీనర్లు కాతా రమేష్‌రెడ్డి, మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, స్తానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు!.

**: తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆది గుడిసె కృష్ణమ్మ.**

**ఆదోని సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** మన కర్నూలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పాఠశాల నిర్వహణ కమిటీ ఎస్ఎంసి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీపై నమ్మకంతో టీడీపీ మద్దతుదారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు స్థానిక ప్రజలకు నా ప్రత్యేక కృతజ్ఞతలు. అలాగే, జిల్లాలోని వివిధ నియోజకవర్గాలు, గ్రామాలు మరియు పట్టణ పాఠశాలల్లో ఎస్ఎంసి చైర్మన్లు, వైస్ చైర్మన్లు మరియు కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు హృదయపూర్వక అభినందనలు తెలిపారు . సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల పురోగతిలోనే మన పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉంది. విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు, మరియు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడంలో ఎస్ఎంసి సభ్యుల పాత్ర అత్యంత కీలకమైనది. అధికారాన్ని ఒక బాధ్యతగా స్వీకరించి, విద్యా వ్యవస్థ బలోపేతానికి, మన విద్యార్థుల ఉజ్జ్వల భవిష్యత్తుకు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరూ సమర్థవంతంగా పనిచేస్తారని ఆశిస్తూ మరోసారి నా శుభాకాంక్షలు తెలియజేశారు.

